క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వర్ధన్నపేట : వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నేడు (బుధవారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని విద్యుత్ శాఖ ఏడీ ప్రశాంత్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు వెడల్పులో భాగంగా విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ జరుగుతుందని తెలిపారు. కాగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ప్రజలు సహకరించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

చెన్నారావుపేట : మండలంలోని చంద్రుతండా నుంచి దేస్ల తండా వరకు రూ.65లక్షల నిధులు, మదనాపురం నుంచి పదహారు చింతల వరకు తారురోడ్ల నిర్మాణానికి రూ.60 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. అలాగే మూడో సారి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంపై ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పుల్లయ్య బోడుతండా సర్పంచ్ సమ్మునాయక్, గ్రామ అధ్యక్షుడు అజ్మీరా భిక్షపతి, తండా ప్రజలు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుందర్‌నాయక్, అజ్మీరా రాజు, అజ్మీరా బాలాజీ, భూక్యా కిషన్, కార్యకర్తలు ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

నర్సంపేట : నర్సంపేటలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలుర)లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ సీఈసీ గ్రూపులో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కుమారస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 సంవత్సరానికి గాను ఫస్టియర్‌లో ఆసక్తి గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 97045 50191నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

బీఆర్‌ఎస్‌కు 'గుండాల' గుడ్‌బై



నర్సంపేట : బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ నాయకుడు గుండాల మదన్‌కుమార్ మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు పట్టణంలో బహుజనుల ఐక్య వేదిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ స్థానాల్లో బీసీలకు సరైన న్యాయం జరగడం లేదన్నారు. 60లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి బీఆర్‌ఎస్ ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో డ్యాగల శ్రీనివాస్, బుల్లెట్ వెంకన్న, ఎడ చంద్రకళ, గుంటిక భద్రయ్య, మాసాని రమేష్, కొక్కు అశోక్, బోల స్వామి, ఒంటరి రాములు, కత్తి చందు, బస్సుకే అశోక్, మల్లేషం, వడ్డూరి కరుణాకర్, ప్రవీణ్, భరత్, శ్రీకాంత్, ప్రభాకర్, రవీందర్, మల్లం రవి పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ



నెక్కొండ : దోమకాటు వల్ల సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల శుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రతపై దృష్టి సారించాలని వైద్యాధికారి ఎం.అరుణ్‌కుమార్ అన్నారు. మండలంలోని అలంకానిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం నాగారం సబ్ సెంటర్ పరిధిలోని ఎస్సీ కాలనీలో దోమల మందు పిచికారీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఒకరికి డెంగీ నిర్ధారణ కావడంతో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు వైద్యశిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టుపక్కల చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలంచాలని ఆయన సూచించారు. దోమల నివారణకు మురుగు కాల్వలు, నిల్వ ఉన్న నీటిలో కిరోసిస్ ఉండలు (బాల్స్)ను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా వైద్యాధికారి నంద, సూపర్‌వైజర్ రాజు, సిబ్బంది వినోద, ఆశ కార్యకర్తలు అరుణ, కళ్యాణి పాల్గొన్నారు.

నేడు వైద్యశిబిరం

చెన్నారావుపేట : తెలంగాణ కార్మిక శాఖ, సీఎస్‌సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సర్పంచ్ కుండె మల్లయ్య తెలిపారు. గ్రామ పంచాయతీ ఆవరణలో నేడు (బుధవారం)ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు.

'ఓపెన్'లో చదివేద్దాం..

- అందుబాటులోకి సార్వత్రిక విద్య
- మండలంలో రెండు సెంటర్ల ఏర్పాటు
- 31 వరకు దరఖాస్తుల స్వీకరణ


ధర్మరావుపేటలోని ఓపెన్ విద్యా కేంద్రం

ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల్లో చదువు మధ్యలో మానేసిన వారు చదువుకు దూరమైన వారు మళ్లీ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదువుకోవడానికి చక్కటి అవకాశం కల్పించింది.. గతంలో ఓపెన్ విద్యాభ్యాసం చేయాలంటే కేవలం నర్సంపేట పట్టణంలో ఉన్న సెంటర్‌కు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఖానాపురం మండల పరిధిలోని అభ్యర్థులు చదువుకొనేందుకు ఓపెన్ విద్యను మరింత చేరువ చేసింది. మండలంలోని ధర్మరావుపేట, అశోక్‌నగర్ హైస్కూళ్లలో ఓపెన్ విద్యా సెంటర్లను ఏర్పాటు చేశారు. హనుమకొండ డీఈఓ కార్యాలయం నుంచి జూలైలో ఖానాపురం మండలానికి రెండు సెంటర్లను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఓపెన్ స్కూల్ ద్వారా విద్యాభ్యాసం చేయాలనుకునే వారికి మరింతగా ఉపయోగపడనుంది. పదో తరగతి లోపు చదువుకోని ఆ తర్వాత చదువుకోవడానికి అవకాశం లేకుండా పోయిన వారికి ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకోవచ్చు. ఇంటర్ పూర్తి చేసుకున్న తర్వాత డిగ్రీ పూర్తి చేసి ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే ఉద్యోగ నోటిఫికేషన్‌లకు అర్హత సాధించడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఆయా సెంటర్లను ప్రారంభించి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సైతం చేపట్టారు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్న వారి వద్ద నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. 14 సంవత్సరాల వయస్సు పూర్తైన ప్రతీ ఒక్కరు ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యాభ్యాసం చేయడానికి అర్హులని అధికారులు తెలుపుతున్నారు. ఓపెన్ విద్యాభ్యాసం చేసి ఎంతో మంది ఉద్యోగాలు సైతం సాధించిన వారు ఉన్నారు. ఇందులో భాగంగా మండల పరిధిలో ఏర్పాటు చేసిన సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయా కేంద్రాల కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

వినియోగించుకోవాలి

అశోక్‌నగర్ హైస్కూల్‌కు ఓపెన్ విద్యా సెంటర్ మంజూరైంది. ఈ సెంటర్ ద్వారా విద్యాభ్యాసం కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. ఉన్నతాధికారుల ఆదేశాలతో పలువురుకి అవగాహన కల్పిస్తున్నాం. ఈనెల 31 వరకు ఓపెన్ పదోతరగతి, ఇంటర్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. చదువుకోకుండా విద్యపై ఆసక్తి ఉండి చదువుకోవాలనుకునే వారికి మంచి అవకాశం.

– సంకినేని మంజుల, హెచ్‌ఎం, అశోక్‌నగర్

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న నర్సింగరావు

నర్సంపేట : మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్‌టీయూ నిరంతరం పని చేస్తోందని మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాదాసి నర్సింగరావు తెలిపారు. ఈ మేరకు పట్టణంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపల్ కార్మికులకు రూ.6వేలు ఉన్న వేతనాన్ని రూ.16వేలకు పెంచిందన్నారు. గతంలో మున్సిపాలిటీలో కాంట్రాక్టు వ్యవస్థ ఉంటే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కాంట్రాక్టు వ్యవస్థను తొలగించి కార్మికులే సొసైటీగా ఏర్పడి నెల నెల వేతనాలు పొందుతున్నారన్నారు. కొంత మంది స్వప్రయోజనాల కోసం ఐక్యంగా ఉన్న కార్మికులను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న, స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి బీఆర్‌టీయూ జిల్లా నాయకత్వంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్‌ల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సమ్మయ్య, అలువాల రాజు, నాయని సతీష్, బొల్లెపల్లి రాంబాబు, ఈశ్వరయ్య, సారమ్మ, విమల, భాగ్య పాల్గొన్నారు.

బీసీలపై బీఆర్‌ఎస్, కాంగ్రెస్ చిన్నచూపు


సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్

రాయపర్తి : పాలకుర్తి అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ప్రకటనలో అత్యధికంగా ఉన్న బీసీ జనాభాపై బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోమారపు ఉపేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని కేశవాపురం గ్రామంలో నియోజకవర్గ కోశాధికారి చిలుముల కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో అత్యధికంగా బీసీ సామాజిక వర్గాల ప్రజలు ఉన్నప్పటికి అత్యల్పంగా ఉన్న రెడ్డి, రావులకే బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రకటించడం పట్ల బీసీ సమాజం నిరాశలో ఉన్నారని తెలిపారు. పాలకుర్తి గడ్డపై గడిచిన 50 ఏళ్లుగా వెలమలు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తూ బీసీలను రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కుతున్నారన్నారు. తెలంగాణలో కేవలం బీసీలకు 70 స్థానాలు ఇస్తామంటున్న ఏకైక పార్టీ బహుజన సమాజ్‌వాది పార్టీయేనని పాలకుర్తి నియోజకవర్గంలోసైతం బీసీ బిడ్డనే అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉందన్నారు. బీసీలు ఇప్పటికైనా మేల్కొని సొంత ఇంటిలాంటి బీఎస్పీలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ నాయక్, రాపాక శ్రీశైలం, పడమటింటి భాస్కర్, ఈదునూరి ప్రసాద్, రంజిత్ కుమార్, గణేష్, ప్రశాంత్, ఫజల్ పాల్గొన్నారు.

బీఎల్‌ఓ డ్యూటీ నుంచి మినహాయించాలి


వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

చెన్నారావుపేట : బీఎల్‌ఓ(బూత్ లెవల్ ఆఫీసర్) విధుల నుంచి అంగన్‌వాడీ టీచర్లకు మినహాయింపు ఇవ్వాలని ఆ సంఘం మండల అధ్యక్షురాలు అరుణకుమారి కోరారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ ఫణికుమార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐసీడీఎస్ అంగన్‌వాడీ పని వేళలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతున్నాయని అన్నారు. ఇందులో పూర్వ విద్య, ఆరోగ్యలక్ష్మి, పెరుగుదల పర్యవేక్షణతో పాటు శాఖ పరంగా ఇచ్చే చాట్ ప్రకారం చేయాల్సి ఉంటుందన్నారు. విధుల పరంగా టీచర్లపై అధిక భారం పడుతోందని దానికి తోడు బీఎల్‌ఓగా చేయాలంటే అంగన్‌వాడీలపై అతిభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్ల పని ఒత్తిడిని గుర్తించి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్లు విజయలక్ష్మి, పుష్పలత, సంధ్యారాణి, రమాదేవి, రాధిక, రజిత, మంజుల, ఉర్మిళా, ఉమాదేవి, కవిత, సరిత, పుల్లమ్మ, తదితరులు ఉన్నారు.

జీపీ తీర్మానం లేకుండా నిర్మాణ పనులు


పల్లె ప్రకృతి వనంలో ముగ్గు పోసిన సర్పంచ్

చెన్నారావుపేట : మండలంలోని జోజిపేట నారాయణతండా గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండానే గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులను చేపడుతున్నట్లు వార్డు సభ్యులు నాగోతు దాసయ్య, నాగోతు శోభారాణి అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. పల్లె ప్రకృతి వనంలో ఐదేళ్ల క్రితం నాటిన మొక్కలను తొలగించి ఇష్టం వచ్చినట్లు జీపీ భవనానికి ముగ్గు పోశారన్నారు. ఎలాంటి తీర్మానం లేకుండా, చెట్లను తొలగించి పోయడానికి ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో బాదావత్ సురేష్ బానోత్ రవి, లావుడ్యా చందు, గుగులోత్ భీమా తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని పదో వార్డుకు చెందిన తుడుం లక్ష్మి ఇటీవల మృతి చెందారు. కాగా స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, దోనాల రవి, పస్తం ఎల్లస్వామి, షేర్ల శ్రీనివాస్, పస్తం కృష్ణ, ఆవుల శ్రీకాంత్, పున్నం రాజు, గ్యారా శ్రీకాంత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

సంగెం : మండలంలోని వీఆర్‌ఎన్ తండాకు చెందిన గుగులోత్ వీరేందర్‌కు ఓయూ రాష్ట్ర గిరిజన నాయకుడు డాక్టర్ బి.సంజీవ్ నాయక్ ఎల్‌ఓసీ అందజేశాడు. ఇటీవల వీరేందర్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరేందర్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.30 వేల ఎల్‌ఓసీ మంజూరైంది. మంగళవారం బాధితుడు వీరేందర్‌కు చెక్కును అందజేసి పరామర్శించారు.

బీమా చెక్కు..



దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గోనె రాజు ఏపీజీవీబీలో ఏడాదికి రూ. 436 బీమా ప్రీమియం చెల్లించగా ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి భార్య మానసకు రూ. 2లక్షల బీమా చెక్కును బ్యాంక్ మేనేజర్ కనకాల వేణుధనుంజయ మంగళవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.ప్రతి వ్యక్తి బీమా చెల్లిస్తే ఆపద కాలంలో కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు రమ్య, మౌనిక, కొర్ర నర్సింహ, మమత, విజేందర్ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి మంజూరు

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గానికి క్రీడా సామగ్రిని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల్లో ఎంపీడీఓల ద్వారా కిట్ల పంపిణీ చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 186 క్రికెట్ కిట్లు, 14వేల టీ షర్ట్స్, 186డంబుల్ సెట్స్, 93 వాలీబాల్ సెట్స్ మంజూరైనట్లు తెలిపారు. మరిన్ని స్పోర్ట్స్ మెటీరియల్స్ మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన నాయకులు



రాయపర్తి : మండల తహసీల్దార్ బి.శ్రీనివాస్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు వివిధ సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వశపాక కుమార్‌మాదిగ, అంబేడ్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాల కమిటీ అధ్యక్షుడు ఐత యాకయ్యమాదిగ, వెంకన్న, రాజు, స్వామి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సదస్సుకు తరలిన సీనియర్ సిటిజన్స్



నర్సంపేట : కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వయోవృద్ధుల ఓటింగ్ సరళి అవగాహన సదస్సుకు నర్సంపేట నుంచి పలువురు సీనియర్ సిటిజన్స్ మంగళవారం తరలి వెళ్లారు. ఈ మేరకు పట్టణం నుంచి తరలి వెళ్లే బస్సును గౌరవ అధ్యక్షుడు ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎం.లక్ష్మణ్‌బాబు, కోదాటి వీరస్వామి, వి.మల్లయ్య, వి.సాంబయ్య, పి.ఎల్లయ్య, పి.భూపాల్‌రెడ్డి, ఎం.రాంబాబు, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, జి.నాగేందర్, డి.రాజిరెడ్డి, టి.కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ మండల కమిటీ ఎన్నిక



నర్సంపేట /నర్సంపేట రూరల్ : మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని డివిజన్ అధ్యక్షుడు బండారి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గౌరవ అధ్యక్షుడు తక్కళ్లపల్లి సోమేశ్వర్, గట్ల అమరేందర్ ఎన్నికలు నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా గిరగాని దుర్గేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దొంతి సంతోష్‌గౌడ్, కోశాధికారిగా తక్కళ్లపల్లి సోమేశ్వర్, సహాయ కార్యదర్శిగా అడుప శ్రీకాంత్, ముఖ్య సలహాదారులుగా బండారి సురేష్, అల్లంపల్లి నరేష్, బేతి విశ్వబంధు, కుసుమ శంకర్, ప్రచార కార్యదర్శులుగా బేతి కన్నయ్య, తాడికొండ శివ, కార్యవర్గ సభ్యులుగా ఎస్‌డీ.జావిద్, వల్లాజి సతీష్, చీరాల రాజు, బానోత్ వెంకట్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, గిన్నారపు అనిల్, కొంతం సదానందం, ఆకుల రాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజశేఖర్, గడ్డం విజయ్, హరిప్రసాద్, అంబాల భిక్షపతి, నర్సింహరాములు, సమ్మయ్య, నాగు, రామారావు, వేణు, సిరిమల్లె నరేందర్, మోహన్, ఆకుల రాజు, రామ్‌నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

'దళిత బంధు' ఎంపికలో కలెక్టర్ స్పందించాలి

చెన్నారావుపేట : దళిత బంధు, బీసీ కులాలకు చెందిన కులవృత్తుల రుణాల ఎంపికపై కలెక్టర్ స్పందించాలని నియోజకవర్గ నాయకుడు తొగరు చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మంగళవారం దీక్షకు అనుమతి ఇవ్వాలని ఎస్సై తోట మహేందర్‌కు వినతి పత్రం అందించారు. ఉదయం 11ల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దీక్ష కొనసాగుతుందని, దళితులకు, బీసీ వృత్తుల వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని చెప్పారు.

వైద్యాధికారికి వినతి



దుగ్గొండి : ఇటీవల కురిసిన వర్షం ప్రభావంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మంగళవారం వైద్యాధికారి కిరణ్‌రాజుకు వినతిపత్రం అందించారు. గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలని, ఆస్పత్రిలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, జ్వరాల బారిన పడిన వారికి జిల్లా ఆస్పత్రులలో వైద్యం అందించే బాధ్యత పీహెచ్‌సీ వైద్యాధికారి తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జక్కుల తిరుపతి, రఘుసాల సుమన్, పవన్‌సాయి, నాగార్జున, రమేష్, సురేష్, బన్నీ, వెంకటేష్ పాల్గొన్నారు.

వరినారుపై గడ్డిమందు పిచికారీ

దుగ్గొండి : మండలంలోని బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన బండారి రమేష్ తన రెండు ఎకరాల పొలంలో నాటు వేయడానికి సిద్ధం చేశాడు. ఇదే క్రమంలో సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా వరినారు మాడిపోయి ఉంది. దీంతో మండల వ్యవసాయ అధికారి దయాకర్‌ను ఆశ్రయించారు. మంగళవారం పరిశీలించిన ఏఓ నారుపై ప్యారాక్యూట్ గడ్డిమందును పిచికారీ చేసినట్లు నిర్ధారించారు. ఈ మేరకు న్యాయం కోసం దుగ్గొండి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు రమేష్ తెలిపారు.

రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపిక

దుగ్గొండి : మండల కేంద్రంలోని ఆదర్శవాణి విద్యాలయానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి టార్గెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ నాగనబోయిన రవి మంగళవారం తెలిపారు. ఈనెల 19న జరిగిన జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన అజయ్, వరుణ్‌సాయి, గణేష్, చరణ్, బాలికల విభాగంలో అశ్విని, పూర్ణాబాయి, సుకన్య, కావ్య ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 26, 27 తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొననున్నారు. కాగా విద్యార్థులను ప్రిన్సిపాల్ శశిధరాచారి, పీఈటీలు కార్తీక్, దేవేందర్, భరత్, అంజద్‌పాష అభినందించారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



రాయపర్తి : సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ చిన్నాల తారశ్రీరాజబాబు కోరారు. మంగళవారం మండలంలోని పెర్కవేడు గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ నాయక్, హెల్త్ సూపర్ వైజర్ భీమా నాయక్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల నాయకుడు రామసహాయం ఉపేందర్‌రెడ్డి తల్లి యశోదమ్మ(75) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు నర్సంపేట మున్సిపల్ బీఆర్‌ఎస్ కౌన్సిలర్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు సైతం పరామర్శించారు.

సమస్యలు పరిష్కరించాలి


పర్వతగిరి: నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న సెకండ్ ఏఎన్‌ఎంలు


చెన్నారావుపేట: ప్రకాశ్‌కు వినతి పత్రం అందజేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు

పర్వతగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెండో ఏఎన్‌ఎంలు డిమాండ్ చేశారు. ఈ మేరకు పర్వతగిరి పీహెచ్‌సీ ఎదుట మంగళవారం ఏడో రోజు సమ్మెలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ పద్ధతిని తొలగించి రెగ్యూలరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమలత, రజిత, సంపూర్ణ, శివలీల, ఉష, శ్రీలత, రాజేశ్వరి, సుమలత, కె.హేమలత, టీబీ సూపర్‌వైజర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు ఇవ్వాలి

చెన్నారావుపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 16 రోజులుగా సెకండ్ ఏఎన్‌ఎంలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఆరోగ్య ఉప కేంద్రాల్లోని ఇతర సిబ్బందితో పని చేయించకుండా సహకరించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్, డాక్టర్ సరోజలకు మంగళవారం రెండో ఏఎన్‌ఎంలు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్‌ఎంలు రాజకుమారి, మంజుల మాట్లాడుతూ.. చాలాకాలంగా వైద్యసేవలు అందిస్తున్న తమకు ప్రభుత్వం గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కుటుంబాలను వదిలేసి విధులు నిర్వహించామన్నారు. తమ సమస్యలు అర్థం చేసుకోని వైద్యారోగ్య శాఖలో పని చేస్తున్న తోటి సిబ్బంది మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్వేత, రమ, పుష్ప, కవిత, పుష్పలీల, సుధ, లలిత, కాంతి తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టు సరికాదు


అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నర్సంపేట : రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయాల ముట్టడి చేస్తున్న విద్యార్థి నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఎన్ని నిర్బంధాలు చేసిన విద్యారంగ సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాడుతామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలైన ఇప్పటి వరకు సమస్యలను పరిష్కరించకపోగా సమస్యలు పరిష్కరించాలని అడిగినందుకు విద్యార్థులపై జులుం ప్రదర్శిస్తున్నారన్నారు. తక్షణమే విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొయ్యల మోహన్, నాయకులు ప్రభుకిరణ్, అఖిల్, సర్వేశ్, సందీప్, జస్వంత్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

'దళిత బంధు'తో దళితులకు అన్యాయం


కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న నాయకులు

చెన్నారావుపేట : దళితబంధు పథకంతో దళితులకు అన్యాయం జరుగుతోందని యూత్ కాంగ్రెస్ డివిజన్ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్, మండల అధ్యక్షుడు బండి హరిష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని కాల్‌నాయక్ తండాలో ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గడప గడప యువజన కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చే పథకాలను వివరించారు. కార్యక్రమంలోనాయకులు పులిశేరు రాజేందర్, మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్‌కుమార్, కోల విజయ్, మైదం రాకేష్, లక్క విజేందర్, మంద విజయ్, లావుడ్యా తిరుపతి నాయక్, నరేష్, రాజేందర్, నర్సంహా, రవి, భద్రు, వీరు, బాలు, రాహుల్ ఉన్నారు.

'నర్సంపేట గడ్డ.. మాధవరెడ్డి అడ్డా'

దుగ్గొండి : నర్సంపేట గడ్డ.. మాధవరెడ్డి అడ్డాగా పేరుగాంచిందని రాబోయే ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి మాధవరెడ్డిని గెలుపునకు కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సంపేటలో గెలుపు జెండాను ఎగురవేయడమేనని కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఈ నెల 25న గిర్నిబావిలో జరగనున్న బూత్ కమిటీ, గ్రామ కమిటీ, అనుబంధ సంఘాల కమిటీ సమావేశానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల బాబు, వర్కింగ్ ప్రెసిడెంటు చెన్నారి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, మేకల ఇంద్రసేన్, నరిగె వెంకటేశ్వర్లు, రాజేశ్వర్‌రావు, మాదాసి సాంబయ్య, హింగే రామారావు, వెంది సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.